తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
19 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన పుట్టపాక గ్రామ పంచాయతి పాలకవర్గం



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక గ్రామ పంచాయతికి నూతనంగా ఎన్నిక కాబడిన పాలకవర్గం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఆద్వర్యంలో గురువారం హైదారాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్ లో ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా పుట్టపాక గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోబడిన కన్నూరి రాజబాబు, ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు కన్నూరి సాయి కుమార్, కన్నూరి వసుంధర - సదానందం, కన్నూరి సుదర్శన్, కొత్త మౌనిక-ప్రవీణ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్టపాక గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు నిమిత్తం వినతి పత్రం అందజేశారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఏర్పడిన పాలవర్గం పని చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రేపాక శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక లక్ష్మణ్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఐలీ సతీష్, సీనియర్ నాయకులు సవాయి గణేష్,హుస్సేన్ భీ, కొమురయ్య,సల్ల రవీందర్, మహేందర్,కొత్త సతీష్,రవీందర్,శీలం ప్రభాకర్,గొల్లపల్లి రాజయ్య, ఆకుల సురేష్,సాయి, మధుకర్, వొనలదేవి శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# అంచలంచలుగా ఎదుగుతున్న సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**భర్త సింగిల్ విండో చైర్మన్.. భార్య సర్పంచ్..**

**సుందరగిరిలో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించిన జంగా శిరీషరెడ్డి..**

**తిరుగులేని నాయకుడిగా మండలంలో తనదైన ముద్ర..**

చిగురుమామిడి డిసెంబర్18(జనంసాక్షి): మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన జంగా వెంకటరమణ రెడ్డి చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ గా కొనసాగుతుండగానే, సుందరగిరి గ్రామ సర్పంచ్ జనరల్ మహిళ రిజర్వేషన్ రావడంతో వారి సతీమణి జంగా శిరీష రెడ్డిని సర్పంచ్ గా బరిలోకి దింపారు.జంగా వెంకట రమణారెడ్డి ఓటు హక్కు వచ్చినప్పటినుండి ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయంగా అడుగులు వేశారు. గ్రామంలో యువజన సంఘాల ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సుందరగిరి గ్రామపంచాయతీలో వార్డు సభ్యుడిగా పోటీ చేశారు.వార్డు సభ్యుడిగా గెలిచి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యమై అందరి మన్ననలను పొందారు. అంతటితో ఆగిపోకుండాబిఆర్ఎస్ పార్టీలో చేరి మరింత ఉత్సాహంగా పనిచేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఎంతో ప్రసిద్ధిగాంచిన సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ఊపు రేఖలను భక్తుల సహకారంతో,తనకున్న మిగతా 7లో

# తాపీ మేస్త్రి నుండి సర్పంచి వరకు ఓగుల పూజ రాజేందర్ ప్రస్థానం..!

**కాట్నపల్లిసర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపు..!**

**సుల్తానాబాద్,డిసెంబర్ 18 (జనంసాక్షి) :** తాపీ మేస్త్రిగా జీవితం ప్రారంభించి నేడు సర్పంచిగా ఎన్నికై ఆదర్శంగా నిలుస్తున్నారు, కాట్నపల్లి గ్రామ సర్పంచ్ ఓగు ల పూజా రాజేందర్. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని కాట్నపల్లి సర్పంచ్ ఎస్సీ మహిళకు రిజర్వు అయ్యింది. ఎలాగైనా సర్పంచ్ గా గెలవాలన్న పట్టుదలతో అన్ని వర్గాలతో మమేకమై ఓ గుల రాజేందర్ తన భార్య పూజను ఎన్నికల బరిలో నిలిపి విజయం సాధించారు. రాజకీయాలలో రాణించాలన్న పట్టుదల లేకున్నా ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో తాపీ మేస్త్రీని అని చూడకుండా గ్రామంలోని పెద్దలు ప్రముఖ రైస్ మిల్లర్ ఆనందరావు, ఇతర ప్రముఖులసహకారం తీసుకొని నేడు సర్పంచ్ గా ఎన్నికై ఆదర్శంగా నిలుస్తున్నారు.





# జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎన్నికల సిబ్బంది

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :** జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించి నందుకు,జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీ హర్ష ని మర్యాదపూర్వకముగా కలిశారు.వారి మార్గదర్శకత్వంలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందర్భంగా, కలెక్టర్ కి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఎన్నికల సమయంలో సిబ్బంది అందరూ చూపిన అంకితభావం, కష్టపడి చేసిన సేవలు మరియు కలిసికట్టుగా విధులు నిర్వహించిన తీరు పట్ల ప్రశంసలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించినందువల్లనే ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తి అయిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమము లో అదనపు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ,డివిజనల్ పంచాయతీ అధికారి పెద్దపల్లి దేవకీదేవి డిపిఎం, కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, డిసెంబర్ 18 (జనంసాక్షి) :** రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతీ రేషన్ కార్డుదారు తన యొక్క వేలిముద్ర సహాయంతో 100% ఇ కేవైసీ పూర్తి చేసుకోవాలని , జిల్లాలో ఇప్పటివరకు 76.29% మాత్రమే పూర్తి చేసుకున్నారని, మిగిలిన (1,68,272) రేషన్ కార్డు లబ్దిదారులు, (5) సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్నవారు వారియొక్క నివాస సమీపంలో అందుబాటులో వున్న రేషన్ షాపునకు వెళ్ళి తమ యొక్క ఇ కేవైసీ తప్పక పూర్తిచేసుకోవలని అన్నారు.5 సంవత్సరాల వయసు పూర్తి కాని పిల్లలకు ఇ కేవైసీ నుండి మినహాయింపు ఇవ్వడమైనది. ఎఫ్ పి షాపు డీలర్లు కూడా వారియొక్క రేషన్ షాపులను తెరచివుంచి ఇ కేవైసీ పూర్తిచేయుటకు సహకరించలని,రేషన్ షాపులయందు ఈ విషయంలో కార్డు దారులతో సహకరించి, %వ-ఖ్జ% పూర్తి చేయాలని, ఈ విషయంలో వారు వారి షాపునందు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**ఆర్మూర్, డిసెంబర్ 18 ( జనంసాక్షి):** ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఇజ్రాయిల్ శీను,పెద్ద ఎత్తున యువతతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమ్దపుర్,జర్నలిస్టు కాలనీకి చెందిన సుమారు 50 మంది పైగా యువకులు సడక్ వినోద్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిందని, కాంగ్రెస్ ప్రజా పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్ అగర్వాల్,దండు రాజు,కెఉదయ్ కిరణ్,కే.రాము,కె.లక్ష్మణ్,కే.సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## నాగం పేట నూతనంగా ఎన్నికైన సర్పంచిని సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ



**గంభీరావుపేట డిసెంబర్ 18 (జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మద్దెల రాజిరెడ్డి బిజెపి అభ్యర్థి ని గురువారం రోజు జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ సన్మానించారు,, ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాని దేశంలో గాని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధిని చూసి అన్ని కేంద్ర నిధులతో గ్రామాల అభివృద్ధి గాని మండల అభివృద్ధి గాని జరుగుతుందని బిజెపి అభ్యర్థి నాగంపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైనందుకు ధన్యవాదాలు తెలిపారు, రాజి రెడ్డి మాట్లాడుతూ నాగంపేట గ్రామస్తులు నా విజయంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ నాగంపేట ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తానని నాగంపేట మరింత అభివృద్ధి పైపు తీసుకపోతానని తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు,

## బాధత చిన్నారికి ఎల్లవేళలా అండగా ఉంటా బీఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి




**రామగుండం, జనంసాక్షి :**అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన మేరుగు హాసిని గౌడ్ అనే విద్యార్థినికి. తాను ఎల్లవేళలా అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అన్నారు.మేరుగు ఆరిక.మహేష్ గౌడ్ దంపతుల కూతురు హాసిని.సుమారు ఐదు సంవత్సరాల క్రితం ఉయ్యాలలో అడుకుంటుండగా.ప్రమాదవషాత్తు కింద పడిపోవటంతో నడుము భాగంలో గాయమై అప్పటినుండి ఆఛేతన స్థితిలో ఉంటూ మంచానికే పరిమతమైంది. కుటుంబ సభ్యులు అప్పటి నుండి తిరగని అస్పత్రి లేదు. లక్ష్యల రూపాయలు ఖర్చుచేసి వైద్యం చేపించి ఆర్థికంగా సైతం నష్టపోయారు. కాగా బుధవారం రాత్రి పెద్దంపేట గ్రామానికి వ్యాల్ల హరీష్ రెడ్డి రాగా.గ్రామ బీఆర్ఎస్ నాయకులు హాసిని విషయం అయన దృష్టికి తీసుకుపోయారు. వెంటనే స్పందించి బాధిత చిన్నారి ఇంటికి వెళ్లి పరామర్శించి.వి హెచ్ ఆర్ పౌండేషన్ నుండి రూ 10.000 ఆర్థిక సహాయం చేయటంతో పాటు.వివిధ స్వచ్ఛంద సంస్థలతో మాట్లాడి. ఎలక్రిక్ వీల్ చేయిర్ సైతం ఇప్పిస్తానని.తాను ఎప్పుడు అండగా ఉంటానని బాగా చదువుకోవాలని అన్నారు. అయన వెంట గ్రామ నూతన సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్.బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి. పుట్ట శ్రీనివాస్.కోల మధుకర్.తదితరులు ఉన్నారు

## నూతనంగా ఎన్నికైన దమ్మన్నపేట సర్పంచిని సన్మానించిన గ్రామస్తులు



**గంభీరావుపేట డిసెంబర్ 18 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మనంపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి తొమ్మిది రోజులు ఆయన వెంట ప్రచారంలో భాగంగా 283 ఓట్ల మెజారిటీతో దమ్మన్నపేట గ్రామ ప్రజలకు అక్కాచెల్లెళ్లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ గెలుపు బి ఆర్ ఎస్ సంక్షేమ పథకాలు కేటీఆర్ కెసిఆర్ రవీందర్రావు గ్రామాలలో చేసినటువంటి అభివృద్ధిని చూసి దమ్మనపేట గ్రామస్తులు ఓటు వేసి గెలిపించాలని దమ్మన్నపేట గ్రామ ప్రజలందరికీ బిఆర్ఎస్ తరఫున ధన్యవాదాలు తెలిపారు.. యువజన నాయకులు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మన కార్యకర్తలు చాలా కష్టపడ్డారని ఈ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు కేటీఆర్ కెసిఆర్ రవీందర్రావు ఆశీస్సులతో ఈ గ్రామాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకపోతామని తెలిపారు, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దమ్మన్నపేట గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అందరి సహకారంతో దమ్మన్నపేట గ్రామాన్ని మరిన్ని రూపురేఖలు మారుస్తానని గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి తీరుస్తానని కేటీఆర్ కెసిఆర్ రవీందర్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొత్తగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు, సీనియర్ నాయకులు ప్రజలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## 23న సింగరేణి దినోత్సవ వేడుకలు నిలిపివేయొద్దు - కొనసాగించాలని డిమాండ్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి లో డిసెంబర్ 23 న జరిగే దినోత్సవ వేడుకలు నిలిపివేయొద్దని, కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటన లో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తేదీని సింగరేణి దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందేనని, ఈ వేడుకలను గత సంవత్సరం వరకు అన్ని ఏరియా స్థాయిలలో మరియు కొత్తగూడెం లోని కంపెనీ ప్రధాన కార్యాలయంలో యాజమాన్యం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకల ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందించడంలో, గర్వం, ఐక్యత మరియు శ్రామిక శక్తిలో అనుబంధాన్ని పెంపొందించడంలో మరియు ఉద్యోగులు మరియు సంస్థ మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయని ఆయన అన్నారు.ఐతే ఇటీవల సింగరేణి దినోత్సవ వేడుకలు నిలిపివేయ బడినట్లు గుర్తింపు సంఘం దృష్టికి వచ్చిందని దీని వల్ల ఉద్యోగులలో నిరాశ, నిరుత్సాహానికి కారణమౌతుందని ఆయన అన్నారు. ఇటువంటి సందర్భాలు కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, ఉద్యోగుల ప్రేరణకు మరియు సంస్థ వృద్ధి మరియు వారసత్వానికి శ్రామిక శక్తి యొక్క సమిష్టి సహకారాన్ని గుర్తించడానికి ముఖ్యమైనదని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవాన్ని పునరుద్ధరించి, గతంలో చేసినట్లుగా, అన్ని ప్రాంతాలలో మరియు కంపెనీ స్థాయిలో కొనసాగించాలని కోరుతూ యాజమాన్యం కు గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక యాజమాన్యం గతంలో వలే అన్ని ప్రాంతాల లలో సింగరేణి డే ఉత్సవాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ర్యాలీనీ జయప్రదం చేయండి డివిజన్ కార్యదర్శి జి నడిపి భూమయ్య




**బోధన్, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) :** వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమ స్ఫూర్తి ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి జి నడిపి భూమయ్య పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోధన్ పట్టణం ఎల్ బిఎస్ నగర్ లోని పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బోధన్ డివిజన్ కార్యదర్శి జి నడిపి భూమయ్య మాట్లాడుతూ, భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా బోధన్ పట్టణంలోని శంకర్ నగర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని డిసెంబర్ 20 తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ప్రజా సంఘాల నాయకులు బుద్ధి జీవులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అందరూ హాజరై ర్యాలీని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు జెవి చలపతిరావు, పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న, ముఖ్య వక్తలుగా హాజరుకా నున్నారని తెలిపారు. వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో పేదవారికి ఎర్రజెండా అండగా ఉండదని అనేక హక్కులను సాధించిందని రానున్న రోజుల్లో బలమైన ప్రజా ఉద్యమాలని నిర్మిస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ వందేళ్ల కాలంలో అనేక ఒడుదొడుకులు ఉన్నాయని వాటన్నిటిని సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాన్ని రూపొందించుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎల్ చిన్న పర్వయ్య, పిరోల్ల పోశెట్టి, గౌతం కుమార్, నాయకులు ఎస్ సుధాకర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఉపసర్పంచ్‌గా తిరుపతి

**ముత్తారం డిసెంబర్ 18(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను విడుతల వారీగా నిర్వహించగా మొదటి విడుతలో భాగంగా ఈ నేల 11న ఎన్నికలు నిర్వహించగా ముత్తారం మండలం హరిపురం గ్రామ సర్పంచిగా మెంగని సమత తిరుపతి విజయాన్ని సాధించారు. గ్రామంలో వార్డు సభ్యులుగా 8మంది విజయాన్ని సాధించిగా అదులో ఉపసర్పంచ్ గా ఎన్నికకు కోరం లేకపోవడతో గురువారం మండల అభివృద్ధి అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించగా 4వ వార్డు చెందిన కూస తిరుపతి ని ఏకిగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నిక నియామక పత్రాన్ని ఎంపీడీఓ ఉపసర్పంచ్ అందించారు.ఎన్నికలు జరిగిన వారం రోజుల తరువాత ఉపసర్పంచ్ ఎన్నికకావడం సామాజిక కార్యకర్తకు సరైన పదవి వచ్చిందని ప్రజలందరూ గ్రామస్తులు సంబరాలు నిర్వహించి హర్షింవ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అడ్డూరి మోహన్,బండారి రవీందర్,ఏజ్జ లత,రామంచ స్వరూప పంచాయతీ కార్యదర్శి నవ్య తోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## నాగారం ఉప సర్పంచ్ గా వోడ్నాల శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం ఉపసర్పంచ్ గా వోడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం నాగారం గ్రామంలోని గ్రామపం చాయతీలో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో, రిటర్నింగ్ ఆఫీసర్ సాదినేని ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ పోనగంటి కుమార్, వార్డు సభ్యులు గడ్డి సతీష్ , ఇటవేన శైలజ, పోగుల లక్ష్మణ్, చిగురు రవి, సాగి యుగంధర్ రావు, బొంకూరి సురేష్, చిప్పకుర్తి కొమరమ్మ, బత్తిని నాగమణి హాజరయ్యారు. వోడ్నాల శ్రీనివాస్ ను శ్రీనివాస్ ఉప సర్పంచ్ గా బొంకూరి సురేష్ ప్రతిపాదించగా.. సాగి యుగంధర్ రావు బలపరిచారు. ఒకే ఒకే నామినేషన్ దాఖలు కావడంతో వొడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటైనింగ్ అధికారి సాదినేని ప్రియాంక తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా అల్లి రామ్మోహన్ వ్యవహరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరం



**రామగిరి, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్ సింగరేణి సంస్థ ఆర్ జి 3 జిఎం సుధాకర్ రావు సహకారంతో రాజాపూర్ గ్రామ మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సర్పంచ్ , ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్, రాజాపూర్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య మాట్లాడుతూ.. మహిళా సాధికారతే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని ఇది ప్రారంభం మాత్రమేనని రానున్న రోజుల్లో మరిన్ని మంచి పనులతో గ్రామాన్నీ అభివృద్ధి పథంలో దూసుకుకపోయేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని వారు సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, వార్డ్ సభ్యులు కాల్వ రజిత శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటేటి రవి, మాటేటి శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు నరహరి సంతోష్, కాల్వ మహేష్, రాజాపూర్ గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహితాపూర్‌లో మీని ట్రాన్స్ఫార్మ్ లను ప్రారంభించినా నూతన సర్పంచ్

**రాయికల్ డిసెంబర్ 18(జనం సాక్షి):**రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామంలో లో-ఓల్టేజ్ సమస్య ఉన్న దాని గ్రామ ప్రజలందరూ కలిసి మాజీ మంత్రి జీవన రెడ్డి ధృష్టికి తీసుకో వెల్లగా వెంటనే స్పందించి రాష్టా సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విధ్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించి మహితాపూర్ గ్రామానికి నాలుగు మినీ ట్రాన్స్ఫార్మ్ (డి. టి. ఆర్) ను మంజూరు చేయడం జరిగింది. గ్రామ అధిక విధ్యుత్ సమస్యను ధృష్టిలో పెట్టుకొని నాలుగు ట్రాన్స్ఫార్మ్ లను మంజూరు చేశారు. గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు మరియు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గురువారం రోజున బుడిగే జంగల కాలనీ లో మినీ ట్రాన్స్ఫార్మ్ ను ఏర్పాటు చేశారు. ఇట్టి ట్రాన్స్ఫార్మ్ ను గ్రామ నూతన సర్పంచ్ తాలరి నాగమణి-రాజేష్ తన వార్డ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజా రెడ్డి గ్రామ వార్డ్ మెంబర్లువిధ్యుత్ శాఖ ఏ ఇ నవీన్, లైనమెన్లు లక్ష్మీరాజం రాజశేఖర్, కాంట్రాక్టర్ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన సుందిళ్ల ఉపసర్పంచ్



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిళ్ల ఉపసర్పంచ్ జనగామ సదానందం గురువారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి తిరుపతి యాదవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సుందిళ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ని సన్మానించిన న్యాయవాదులు



**ముస్తాబాద్ డిసెంబర్ 18( జనం సాక్షి)**ముస్తాబాద్ సర్పంచిగా గెలిచిన బీజేపీ రాష్ట్ర నాయకులు న్యాయవాది మట్టా వెంకటేశ్వర్ రెడ్డి గారికి బీజేపీ లీగల్ సెల్ పక్షాన వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాదులు, మల్లారం సంతోష్ రెడ్డి పాల్గొన్నారు

## సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాసును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు



**ముస్తాబాద్ డిసెంబర్ 18 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ సర్పంచిగా ఎన్నికైన పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ గారిని, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రావు , నారాయణ రావు , మాజీ (ముస్తాబాద్) సర్పంచ్ ఓరగంటి తిరుపతి , బాబు లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఆనంద్



**ముత్తారం డిసెంబర్ 18(జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షునిగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గోవిందుల ఆనంద్ ఎన్నికయ్యారు.జిల్లా కేంద్రంలో గురువారం రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కలిసిఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఆయనను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ..తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానని..పెరిక కూల సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.అనంతరం తన పెరిక నియామకానికి సహకరించిన రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కార్సు ప్రభాకర్ వర్మ,రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంశెట్టి ముత్తయ్య,రాష్ట్ర ప్రధానకార్యదర్శి కర్రే సురేందర్,రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పెరిక కూల సంఘం సాధకుడు మత్తునేని వీరయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండే రాజేందర్ తోపాటు జిల్లా,మండల పెరిక సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తాజుద్దీన్ బాబా ఆశ్రమ సేవ ట్రస్టులో అన్నదాన కార్యక్రమం

**గోదావరిఖని, జనంసాక్షి :**హజ్రత్ తాజుద్దీన్ బాబా ఆశ్రమ సేవ ట్రస్టులో రెడ్డి బాబా ఆదేశానుసారం చబ్బిష్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌడ కొమురయ్య రాజేశ్వరి 8 వ కాలనీ వాస్తవ్యులు గురువారం అన్న ప్రసాద వితరణ చేశారు. ఆ కుటుంబానికి తాజుద్దీన్ బాబా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## పోస్టల్ బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి గ్రామపంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్



**ముత్తారం డిసెంబర్ 18(జనంసాక్షి)**తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామపంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్ పేర్కొన్నారు.గురువారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలోని సమావేశమందిరంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టల్ పథకాల అవగాహన సదస్సులో రాజేందర్ మాట్లాడుతూ తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్,ఇన్సూరెన్స్ పథకాలను ప్రతిఒకరు సాధ్వినియోగం చేసుకోవాలని తెలిపారు .అంతేకాకుండా అన్ని బ్యాంక్ల పథకాల కన్న తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు.తపాలాశాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు.సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం,నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.సుఖన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు తక్కువ రూపాయలతో ఖాతాను ప్రారంభించలన్నారు..గ్రామంలో ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు.అంతేకాకుండా తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత భీమా ప్రధానమంత్రి సురక్ష బీమా,ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రశాంత్, నరెడ్ల రమేష్,నరెడ్ల సదానందం,ముస్కె మహ్మద్ రహీం తోపాటు తదితరులు పాల్గొన్నారు

## జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**ఆర్మూర్, డిసెంబర్ 18 ( జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పూజారి శ్రావణిని జిజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువ,మెమొంటోలతో సన్మానించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపా రుఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో ప్రతి వార్డులలో నెలకొన్న ప్రధాన పలు సమస్యలపై దృషి సాధించాలని,మురికి కాలువలు,మంచి నాణ్యతమైన రోడ్లు,వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి మంచి ఆక్సిజన్ ఇచ్చే చెట్ల పెంపకం చేపట్టలన్నారు.వర్షకాలంలో వర్షపు నీటితో చెడిపోయిన రోడ్ల మరమ్మతులపై ట్రాఫిక్ సిగ్నల్స్ సమస్యలపై వెంటనే తగు చర్యలు చేపట్టాలన్నారు.ఆర్మూర్ పట్టణ సుందరీకరణ కొరకు పాటుపడాలని లయన్ నివేదన్ కోరారు. అనంతరం కమిషనర్ సానుకూలంగా స్పందించి తప్పనిసరి అభివృధి పై దృషి సాధిస్తానని అదేవిధంగా పట్టణ ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జి జి ఫౌండేషన్ ప్రతినిధులు మంచిర్యాల కిషన్,కర్తన్ నవీన్,సంతని విజయ్,డిజె సునీల్,పందరి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం..రామబాణం

**ఆర్మూర్,డిసెంబర్ 18 (జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని విద్య హైస్కూల్ లో న్యాయవాది గటడి ఆనంద్ విద్యార్థి విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు.గ్రామపంచాయతీ నుంచి మొదలుకొని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమకు కావాల్సిన సమాచారాన్ని ఎలా రాబట్టుకోవాలో వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా సాధించిన విజయాలను క్రుప్తంగా వివరించారు.అవినీతిని అంతం చేసేందుకు ఈ చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ చట్టం రామబాణం లాంటిదని తెలిపారు. దరఖాసుదారునికి కోరిన సమాచారం ఏ ప్రభుత్వ అధికారైన తప్పుడు, అసంపూర్తి సమాచారం ఇచ్చిన,సమాచారం తప్పుదోవ పడిన అధికారికి రాష్ట్ర కమిషన్ 250 నుంచి 25 వేల వరకు జరిమానా విధిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాం డెంట్ ప్రవీణ్ పవర్,ఉపాధ్యాయులు పట్వారి తులసి, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ బలపరిచిన సర్పంచ్‌లకు ఘన సన్మానం

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిమ్మనపల్లి సర్పంచ్ గా వేల్పుల రమేష్,బొంపల్లి సర్పంచ్ గా దాడి మౌనిక సంతోష్ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా,పార్టీ నాయకులు గురువారం వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినప్పటికీ, ప్రజలు అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు, గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల తీర్పును శిరసావహిస్తాం.ఇది ధర్మానికి దక్కిన



విజయం,అని నాయకులు పేర్కొన్నారు.

అలాగే,రాబోయే ఎంపీటీసీ,జెడ్పీటీసీ,మున్సిపల్ ఎన్నికల్లో సైతం తాము అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు,బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి ఈ విజయాలు నిదర్శనమని వారు అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సోమారపు లావణ్య,పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్,సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు,రామన్న,మేకల శ్రీనివాస్,వొళ్లే తిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్,గుడ్ల సతీష్,బోలావేన సురేందర్,ముంజ రాజేంద్రప్రసాద్, గాదసి సతీష్,సిలారపు మహేష్, మడపతి ఆనందరావు, నవీన్, సతీష్, కుక్క అంజి,అనాసి వంశీ,అనుదీప్,తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచును దృష్టిలో ఉంచుకుని
# డ్యూటి టైమింగ్‌ని మార్చాలి

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
సింగరేణిలో శీతాకాలం పొగ మంచు దృష్ట్యా మొదటి షిఫ్ట్ ఇన్ మస్టర్ టైమింగ్స్‌ను వెంటనే మార్చాలని టీబీజీకెఎస్ డివిజన్ ఉపాధ్యాక్షుడు అయిలీ శ్రీనివాస్ యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి పాంతంలో శీతాకాలం తీవ్రత ఎక్కువగా ఉండి ఉదయం 8 గంటల వరకు పొగ మంచుతో ఈ ప్రాంతమంతా దట్టంగా అలుముకొని ఉంటుందని, దీనివల్ల ఉదయం షిఫ్ట్‌లో హాజరయ్యే కార్మికులకు రోడ్లపై ప్రయాణం చేయడం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావలసి వస్తుందన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండి పొగమంచు వల్ల రహదారి కనబడకపోవడం వల్ల యాక్సిడెంట్లు జరిగి కార్మికులు ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితులు నెలకొని ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి షిఫ్ట్ టైమింగును ఎనిమిది గంటలకు మార్చాలని ఆయన కోరారు.

# జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోగా సమర్పించాలి

- సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పంచాయతీ రాజ్ అధికారులు కట్టుదిట్టంగా చేపట్టాలని అన్నారు.గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన పంచాయతీ రోడ్ల మరమ్మత్తులు, క్యూ లైన్ల ఏర్పాటు, ఇతర పనులకు సంబంధించి ప్రతిపాదనలు డిసెంబర్ 22 లోపు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని, గోలివాడ జాతర నిర్వహణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ సంబంధించి పంచాయతీ అధికారులు, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు సిబ్బంది నియమించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఎటువంటి కోతల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జాతర దగ్గర స్టాండ్ బై ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర నిర్వహణ విధులలో పాల్గొనే సిబ్బందికి నాణ్యమైన భోజనం త్రాగునీరు ఇతర ఏర్పాట్లు కల్పించాలని దేవదాయ శాఖ అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కరీంనగర్ దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 20 న కలెక్టరేట్ లో అవగాహన శిబిరం
## లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేష్

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవలు విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు - మీ హక్కు అనే అంశంపై కలెక్టరేట్ లో డిసెంబర్ 20న శనివారం అవగాహన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ వేంకటేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లెయిమ్ చేసుకొని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, బీమా తదితరాలకు సంబంధించి డబ్బు క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. బ్యాంకుల్లో 10 ఏళ్లకు పైగా క్లైమ్ చేసుకుని డిపాజిట్ల వివరాలు ఆర్బిఐ ఉద్గమ్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చని సూచించారు.ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 31 వరకు సర్కారు వీలు కల్పించిందని తెలిపారు. డిసెంబర్ 20న నిర్వహించే అవగాహన శిబిరంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బీజేపీ బలపరిచిన సర్పంచ్‌లకు ఘన సన్మానం

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులు నిమ్మనపల్లి సర్పంచ్ గా వేల్పుల రమేష్,బొంపల్లి సర్పంచ్ గా దాడి మౌనిక సంతోష్ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా,పార్టీ నాయకులు గురువారం వారికి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినప్పటికీ, ప్రజలు అధర్మం వైపు వెళ్లకుండా ధర్మం వైపు నిలబడి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు ఆయా గ్రామాల ప్రజలకు, గెలుపు కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల తీర్పును శిరసావహిస్తాం.ఇది ధర్మానికి దక్కిన విజయం,అని నాయకులు పేర్కొన్నారు. అలాగే, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపల్ ఎన్నికల్లో సైతం తాము అధిక సంఖ్యలో సీట్లు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు,బీజేపీ పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి ఈ విజయాలు నిదర్శనమని వారు అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సోమారపు లావణ్య,పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు,రామన్న,మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్,గుడ్ల సతీష్,బోలావేన సురేందర్, ముంజ రాజేంద్రప్రసాద్,గాదసి సతీష్, సిలారపు మహేష్, మడపతి ఆనందరావు, నవీన్, సతీష్,కుక్క అంజి, అనాసి వంశీ,అనుదీప్,తదితరులు పాల్గొన్నారు.




## రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన ప్రజా ప్రతినిధులకు ఘనంగా సన్మానం

**రామగిరి, (జనంసాక్షి) :**
ఇటీవల నిర్వహించిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన రామగిరి మండలంలోని నూతన సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు రామగిరి మండల కేంద్రంలోని సెంటేనరి కాలనీ టౌన్‌లోని ఐఎన్టియుసి శ్రీ పాద భవనంలో గురువారం రామగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న, సెంటనరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ పాల్గొని ఘనంగా స్వాగతం పలికారు. నూతన ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. రామగిరి మండలంలో 10 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్ - ఉప సర్పంచ్, కావేటి మల్లేశ్వరి, నవాబ్‌పేట సర్పంచ్ - రొడ్డ మౌనిక కుమార్, ఉప సర్పంచ్ లావణ్య లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్ర రావుబీ ఉప సర్పంచ్ - అడ్డూరి శ్రీకాంత్, రాజాపూర్ సర్పంచ్: పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్యబీ ఉప సర్పంచ్ - కలవేన శ్రీకాంత్ ఆదివారం పేట సర్పంచ్: సంజీవ్‌బీ ఉప సర్పంచ్ మేకల సునీత శ్రీశైలం , సుంద్దిల్ల సర్పంచ్: ముస్కుల నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్: సదానందం, లొంక కేసారం సర్పంచ్: వీరగోని రమాదేవి శ్రీనివాస్, బేగంపేట ఉప సర్పంచ్ సందెల రేణుక కుమార్ నాగేపెల్లి ఉప సర్పంచ్ %--% ఏ. సతీష్, చందనాపూర్ ఉప సర్పంచ్: చిగురు రజిత రాంచందర్, పలు గ్రామాల వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు, అన్ని విభాగాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబ్బపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

- గ్రామ అభివృద్ధి కోసం నిరంతర కృషి. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా
- దుబ్బపల్లి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా..!
- నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉమ్మెత్తలా శోభ రవీందర్ రెడ్డి

**సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
మండలంలోని దుబ్బపల్లి సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఉమ్మెత్తుల శోభ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మెత్తుల శోభ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ, మహిళా సంఘ భవనాల నిర్మాణం చేపడతామని, ప్రతి నిరుపేద అమ్మాయి వివాహానికి రూ.3016 అందిస్తామని, గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు కై కృషి చేస్తామని తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, యువతకు క్రికెట్ షటిల్ కిట్లు అందిస్తామని, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.



# చిరు వ్యాపారికి గణతంత్ర వేడుకలకు ఆహ్వానం



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
8వ కాలనీ అల్లూర్ ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మలకు జనవరి 26న న్యూ ఢిల్లీలో జరగబోయే గణతంత్ర వేడుకలో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం రావడం పట్ల పట్టణ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బాలసాని నిర్మలని ఘనంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పీఎం స్వయనిధి పథకం ద్వారా రుణాలను పొంది సకాలంలో రుణాలను చెల్లించినందుకుగాను ఆమెకు కేంద్ర ప్రభుత్వం తరపున పిలుపు రావడం జరిగిందన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించిన బాలసాని నిర్మలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, మూకిరి రాజు, పోట్ల వెంకటి, లింగం నాయక్, గంధం శంకర్, ఐలవేని అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి, నర్మద, అరెల్లి స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జీ-2లో అలరించిన వెల్ బేబీ షో

**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా 8 వ కాలనీ సెక్టార్-3 సింగరేణి డిస్పెన్సరీ నందు గురువారం వెల్ బేబీ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎం బండి వెంకటయ్య, విశిష్ట అతిథిగా ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు బండి వనజ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలకు చిన్నారులను శ్రద్ధతో ఆకర్షనీయంగా తయారు చేసుకొని తీసుకువచ్చిన తల్లిదండ్రులకు అభినందనలు, చిన్నారులకు ఆశీస్సులు అందజేసి, శిశువుల ఆరోగ్యం సమాజ భవిష్యత్తుకు పునాది అని పుట్టినరోజు నుంచే తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు మరియు వాక్సినేషన్ చేయించాలన్నారు. విశిష్ట అతిథి సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ బుడిబుడి అడుగులతో ముద్దులొలికే చిన్నారులని చూస్తుంటే మా మనవడు గుర్తొస్తున్నారని ముచ్చట పడ్డారు. ఈ పోటీలో పాల్గొనడానికి వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె పద్మ, డాక్టర్ సాహితిలు న్యాయ నిర్ణేతలుగా చిన్నారుల వయస్సు, ఎత్తు, బరువు బుడిబుడి అడుగులు ముద్దులొలికే మాటలు, అందమైన ముఖం పర్చస్సు, ఆకర్షణీయమైన వస్త్రధారణ, సమయానికి తగు టీకాలు అన్నింటినీ పరిగణలోకి తీసుకొని ' బేబీ క్వీన్, బేబీ కింగ్, ప్రిన్స్, ప్రిన్సెస్‌గా ఎంపిక చేశారు. విజేతలకు సింగరేణి దినోత్సవంనాడు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మాలోత్ రాముడు, ఎజియం (పర్సనల్) పీ. అరవింద్ రావు, డాక్టర్ మహిపాల, డాక్టర్ రామలక్ష్మి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్యా, సీనియర్ అసిస్టెంట్ లావణ్యా, సిస్టర్ మంజుల, డిస్పెన్సరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ జీఎంకి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-2 ను సందర్శించిన జీఎం (ఓసీప్పీ) పి. ఎలీషాని ఏరియా జీఎం వెంకటయ్య, వివిధ విగాధిపతులు ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గురువారం ఆయన ఓసీపీ-3 ప్రాజెక్టు సందర్శించి మిషనరీని పరిశీలించారు. 4సీమ్ కోల్‌బెంచ్‌ను పరిశీలించి బొగ్గు ఎక్కువగా రావాలని ఉద్యోగులకు సూచించారు. జి-7 బొగ్గుకు డిమాండ్ ఉందని, దానికిగాను పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాముడు, అధికార ప్రతినిధి అరవింద రావు, ఎస్టేట్ అధికారిని సునీత, ఐటీ మేనేజర్ అధికారిని అశ్విని, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, పర్చెస్ అధికారి రామచంద్ర, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, సివిల్ డీజీఎం బాలరాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావును మర్యాదపూర్వకంగా కలిసిన తుర్కల మద్దికుంట నూతన పాలకవర్గం

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పాలకవర్గం అభ్యర్థులు పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా విజయం సాధించిన వారికి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి, గోగు రాజయ్య యాదవ్, ఉప సర్పంచ్ గా ముత్యాల తిరుపతి, వార్డు సభ్యులు కొండ సరిత రమేష్ యాదవ్, వేల్పుల శ్రీనివాస్ యాదవ్, ముత్యాల అశోక్, అ అక్కెపెల్లి మహేందర్, బ్రాహ్మణపల్లి వేదమహేశ్వరి, ఎండి తాజుద్దీన్, సలావుద్దీన్, శ్రేష్ట బేగం, గుమ్మడి అనూష, ఈదునూరీ వనిత, బండారి నిర్మల,ఉన్నారు.

# మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పెద్దపల్లి మండలంలో నూతన సర్పంచ్ లు. వీరే

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**

1) కనపర్తి సంపత్ రావు కాంగ్రెస్ (ఏకగ్రీవం).
2) రంగాపూర్ గంట రమేష్ కాంగ్రెస్.
3) దేవునిపల్లి బొక్కల రేఖ కాంగ్రెస్.
4) నిమ్మనపల్లి వేల్పుల రమేష్ బిజెపి.
5) గోపయ్యపల్లి అంజి నాయక్ కాంగ్రెస్.
6) నిట్టూర్ ఆకుల సువర్ణ శ్రీనివాస్.
7) గుర్రంపల్లి తొగరు సంపత్ కాంగ్రెస్.
8) కురుమపల్లి గొర్రె లక్ష్మి కాంగ్రెస్.
9) కనగర్తి ఎడెల్లి శ్రీదేవి.
10) బ్రాహ్మణపల్లి మేకల రోజారాణి కాంగ్రెస్.
11) హనుమంతునిపేట మేడగోని శ్రీనివాస్ కాంగ్రెస్.
12) ముత్తారం నల్లగొండ కుమార్ కాంగ్రెస్.
13) సబితం నూనె సరోజ కాంగ్రెస్.
14) మారేడు కొండ గుర్రం దేవేంద్ర కాంగ్రెస్.
15) కాసులపల్లి గద్దల రాజశేఖర్ స్వతంత్ర.
16) భోజన్నపేట బండారి స్రవంతి కాంగ్రెస్.
17) అప్పన్నపేట్ ఆరె సంతోష్ కాంగ్రెస్.
18) రాగినేడు సోమ కుమార్ కాంగ్రెస్.
19) అందుగులపల్లి గుర్రం అంజయ్య కాంగ్రెస్.
20) కాపులపల్లి మల్లేష్ యాదవ్ కాంగ్రెస్.
21) కొత్తపల్లి పెరిక రిబిక సంతోష్ కాంగ్రెస్.
22) పాలితం వెలిచాల రాజయ్య కాంగ్రెస్.
23) మూలసాల జక్కుల శ్వేత బిఆర్ఎస్
24) గౌరెడ్డిపేట కొమ్ము సుజాత కాంగ్రెస్.
25) చీకురాయి ఓదెల శ్రీనివాస్ కాంగ్రెస్.
26) బొంపెల్లి దాడి మౌనిక బిజెపి.
27) పెద్దబొంకూర్ కలవల తిరుపతి కాంగ్రెస్.
28) పెద్దకల్వల నర్ల కనకమ్మ పోల్రాజు.
29) తుర్కల మద్దికుంట గోగు రాజయ్య కాంగ్రెస్.
30) రాఘవపూర్ తాడిశెట్టి చామంతి శ్రీకాంత్ బిఆర్ఎస్.

# రాఘవపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన టి చామంతి శ్రీకాంత్

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన బిఆర్ఎస్ గ్రామ సర్పంచ్ తాడిచెట్టు చామంతి శ్రీకాంత్ ని లిమాజీ శాసనసభ్యులు దాసరిలి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని సూచించారు. రాఘవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంలో బి ఆర్ ఎస్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, విలేజ్ ప్రెసిడెంట్ కొమురయ్యా, కుమారస్వామి, రామస్వామి, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# ఆర్జీ-2 ఏరియాలో మహిళలలకు దీపాలంకరణ పోటీలు



యైటింక్లయిన్ కాలని డిసెంబర్ 18 (జనంసాక్షి) :
సింగరేణి కార్మిక కుటుంబాల మహిళలలకు బుధవారం రాత్రి స్థానిక అబ్దుల్ క్రీడా మైదానంలో దీపాలంకరణ పోటీలు నిర్వహించారు. సింగరేణి ఆవిర్భావ వేడుకల పురస్కరించుకుని ఏర్పాటు చేసిన దీపాలంకరణ పోటీల కార్యక్రమానికి ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు బండి వనజవెంకటయ్య హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. దీపాలు అనేవి మన సంస్కృతిలో భాగమని వాటిని అలంకరించి కన్నుల పండుగ చేయడంలో మగువలదే అందవేసిన చేయి అని కొనియాడారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలలకు ఈ నెల 23న జరిగే సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో జీఎం వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం నలివెల్లి వేణుగోపాల్, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ నుండి సర్పంచ్ వరకు కాంపల్లి సతీష్

## ○ నీరుకుల్ల,గ్రామ సర్పంచ్ గా ఆదరణ ○ మేధావికే పట్టం కట్టిన నీరుకుల్ల ప్రజలు

**సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
ఉన్న ఊరు కన్న తల్లితో సమానమని భావించి తన గ్రామానికి సేవ చేయాలన్న దృఢమైన సంకల్పంతో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో పోటీ చేసి గెలిచి ఆదర్శంగా నిలుస్తున్నారు సాఫ్ట్వేర్ కంపల్లి సతీష్. మొన్న జరిగిన ఎన్నికల్లో మండలంలోని నీరుకుల్ల గ్రామపంచాయతీ ఎస్సీకి రిజర్వ్ కావడంతో గ్రామానికి సేవ చేయాలని భావించి, నీరు కుల్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గ్రామానికి చెందిన అన్ని వర్గాలను కలిసి తనను సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రచారం నిర్వహించి సఫలీకృతుడయ్యాడు. గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నేత పోన్నం చంద్రయ్య గౌడ్ సహాయ సహకారాలతో గ్రామంలోని అన్ని సమస్యలను తెలుసుకొని నీరు కుల్ల గ్రామాన్ని సుల్తానాబాద్ మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, తనకున్నటువంటి ప్రావీణ్యంతో డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దుటకు సహకరించాలని యువకులతో మమేకమై జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గా భారీ విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంపల్లి సతీష్ మాట్లాడుతూ తనను ఆదరించి సర్పంచ్గా గెలిపించినందుకు అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరను దిగ్విజయంగా నిర్వహిస్తానని అన్ని సౌకర్యాలు కల్పించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు చేపడతానని తెలిపారు. అంతేకాకుండా నీరు కుల్ల గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తన సమస్యగా భావించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చిన్న వయసులో సర్పంచ్ గా తనను ఆశీర్వదించిన నీరుకుల్ల గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని కాంపల్లిసతీష్ తెలిపారు.



# ఉప్పు లక్ష్మి గ్రామ సర్పంచ్ గా ఎన్నిక

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం..

## మంచరామి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు..



**సుల్తానాబాద్,డిసెంబర్ 18 (జనంసాక్షి)**
మండలంలోని మంచరామి గ్రామ సర్పంచ్ గా రిటైర్డ్ మాజీ ఐపీఎస్ ఉప్పు తిరుపతి భార్య ఉప్పు లక్ష్మి ఘన విజయం సాధించారు. గత కొంతకాలం గా ఉప్పు తిరుపతి స్వగ్రామమైన మంచరామి గ్రామంలో ఉంటూ, గ్రామంలో ఉన్నటువంటి యువత పక్కదారి పట్టకుండా ఉండవద్దనే లక్ష్యంతో గ్రామానికి ఏదో ఒకటి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నా, తన మనసులోని తలంపు సర్పంచ్ ఎన్నికల రూపంలో అదృష్టం వరించింది. మంచిరామి గ్రామం బిసి మహిళకు రిజర్వ్ కావడంతో ఉప్పు తిరుపతి భార్య ఉప్పు లక్ష్మిని గ్రామ సర్పంచ్ గా పోటీ చేయించి అన్ని వర్గాలను ఒప్పించి సర్పంచిగా ఘనవిజయం సాధించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా ఉప్పు తిరుపతి మాట్లాడుతూ నేను గతంలో పెద్ద స్థాయిలో ఉద్యోగిగా బాధ్యతలు స్వీకరించినా,రిటైర్డ్ అయిన తర్వాత గ్రామానికి ఏదో ఒక రూపంలో సేవ చేయాలన్న తలంపుతో భార్య లక్ష్మితో సర్పంచిగా నామినేషన్ వేయించి విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చి దిద్దడమే కాకుండా యువతపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారు చదువుతోపాటు ఉద్యోగ రంగంలో రాణించే విధంగా పలు కార్యక్రమాలు చేస్తానని, మంచరామి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సేవా కార్యక్రమాలు చేస్తానని ఉప్పు తిరుపతి తెలిపారు.



# గోపా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి

## ఉమ్మడి జిల్లా గోపా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్

**సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
డిసెంబర్ గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ గోపా స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా గోపా ప్రతినిధి బుర్ర జగదీశ్వర్ గౌడ్ అన్నారు గోపా స్వర్ణోత్సవాలకు సంబంధించి పోస్టర్ ను గురువారం సుల్తానాబాద్ లోని గౌడ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి ఎదుర్కొంటున్న సమస్యలు,యువతకు సరైన విద్య,ఉపాధి అవకాశాలు,రాజకీయ రంగంలో గౌడ ప్రాతినిధ్యం పై ఈనెల 26న హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన గోపా సరోత్సవాలకు అధిక సంఖ్యలో గౌడ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గౌడ ప్రతినిధులు అడ్డగుంట రాజేందర్,బైరగోని రవీందర్ గౌడ్, ఏరు కొండ తిరుపతి,వేముల కిరణ్,పోడేటి వెంకటేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్యం నరేష్ గౌడ్, కొయ్యడ రమాకాంత్ తదితరులున్నారు.



# బిసి సర్పంచులను ఘనంగా సన్మానించిన నాయకులు

**సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచిగా ఓజ్జ సంపత్ యాదవ్, కనుకుల గ్రామ సర్పంచ్ గా కర్రె కవిత కుమార్ ఘణవిజయం సాధించడంతో, గురువారం ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ , బిఆర్ఎస్ నేత, ఆరేపల్లి రాకేష్,ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఆరెపల్లి రాకేష్ తో పాటు తదితరులు ఉన్నారు.



# తొగర్రాయి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించిన చిలుక స్రవంతి సతీష్ లకు ఘన సన్మానం

**సుల్తానాబాద్,డిసెంబర్ 18(జనంసాక్షి) :**
మండలంలోని తొగర్రాయి గ్రామ సర్పంచ్ గా చిలుక స్రవంతి సతీష్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాతరి దేవేందర్, కోట శ్రీనివాస్, యువ నేత ఆరెపల్లి కిరణ్, న్యాతరి రాజు తదితరులు చిలుక స్రవంతి సతీష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని భారీ మెజార్టీతో తోగరాయి గ్రామ సర్పంచ్ గా విజయం సాధించడం చాలా సంతోషం అన్నారు. తోగర్రాయి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే చిలుక స్రవంతి సతీష్లా ఘన విజయమని వారు పేర్కొన్నారు.




# గొల్లపల్లిలో వార్డు మెంబర్గా గెలిచిన అభ్యర్థి నిర్వాహకం

## రోడ్డుకు ఇటికలు పెట్టి నడవకుండా చేసిన వైనం..!



**సుల్తానాబాద్, డిసెంబర్ 18 (జనంసాక్షి) :**
మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో ఏడో వార్డులో వార్డు మెంబర్గా గెలిచిన కొత్తూరీ తిరుపతి, రోడ్డుకు అడ్డంగా ఇటుకలు పెట్టి, ఆ రోడ్డు గుండా కొత్తూరి కనుకయ్య, సంపత్ వెళ్లకుండా ఇటుకలు దారికి అడ్డంగా పెట్టడం సరి అయినది కాదని పలువురు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక బాధ్యత యుతమైన,వార్డు మెంబర్గా ఇలాంటి చర్యలకు పాల్పడడం గ్రామంలో చర్చనీయాంశం అయ్యింది.



### శివ నామ స్మరణతో

# మారుమ్రోగిన..శివాలయం

**రాయికల్ డిసెంబర్ 18(జనంసాక్షి ):**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామములో గల స్థానిక రాజరాజేశ్వర స్వామి దేవాలయములో మాస శివరాత్రి సందర్భం గా నిర్వహించిన మహా రుద్రబిషెకం కార్యక్రమము.. అల్లిపూర్ గ్రామములో గల రాజరాజేశ్వర స్వామి దేవాలయములో 22వ మాస శివరాత్రి కార్యక్రమము ఘనముగా నిర్వహించినారు శివుడే దేవుడనుచు భజన కార్యక్రమము నిర్వహించినారు ఇట్టి కార్యక్రమములో నూతనముగా ఎన్నుకోబడిన అల్లిపూర్ గ్రామ పంచాయతి పాలక వర్గానికి స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమము ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అంగడి మఠం భువనేశ్వర ఆధ్వర్యములో హనుమాన్ భజన మండలి వారి సహకారముతొ నిర్వహించడం జరిగినదని దేవాలయ అనువంశిక ధర్మ కర్తల మండలి అధ్యక్షులు నామని శేకర్ తెలిపినారు ఇట్టి కార్యక్రమము ఉద్దేశించి గ్రామ సర్పంచ్ ఎంబరి గౌతమి వెంకట్ రెడ్డ్ మాట్లాడుతూ.... అల్లిపూర్ గ్రామము నాకు స్తానిక శివాలయము నాకు ఎల్లవేలల రుణపడి ఉంటానని ఆలయ అవసరానికి తన వంతూ కృషి చేస్తానని తెలిపినారు. ఇట్టి కార్యక్రమము లో గ్రామ పంచాయతి ఉప సర్పంచ్ గురులింగు మఠం వినయ్ మరియు 13 మంది వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించినారని కార్యక్రమ నిర్వహణ హనుమాన్ భజన మండలి అద్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, నామని లక్ష్మి నర్సయ్య, సభ్యులు మిత్తపెల్లి దామోదర్, అనుమల్ల మల్లేశం, వేముల వెంకటయ్య, ఎల్లేశ్వరం అశోక్, ఎంబరి మల్లేశం, సాగి వేణు రావు, ఎండపెల్లి శేఖర్, అనుమల్ల రాజేశం, పోల రమేష్, రజినీకాంత్, అంగడి పరమేశ్వర్, బొజ్జ శ్రీనివాస్ రావు మరియు ఉప్పుమడుగు గ్రామ మాజీ సర్పంచ్ వినోద్ రావు చెల్ గల్ గ్రామ భజన పరులు శంకర్ స్వామి మరియు అయ్యప్ప స్వామిల బృందం తదితరులు పాల్గొనారు.

# వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత..

- పలు కుటుంబాలకు ఆర్థిక సాయం..
- బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య అల్లుడు పక్షవాతంతో బాధపడుతున్నడు, ఇటీవల అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు, ఈ సందరరేగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష? స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ కృష?, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ పట్టాపై చర్యలు తీసుకోండి

## డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి

**కోనరావుపేట(జనంసాక్షి):**
కొనరావుపేట మండలంలోని మంగళపల్లి గ్రామంలో తమ పట్టా భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని గురువారం డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కు వినతి పత్రం అందజేశారు.మండలంలోని మంగళ పల్లె గ్రామానికి చెందిన వెలిచాల నరసయ్య భూమి సర్వే నెంబర్ 80 సి 74 సీలో ఉన్న తమ మూడు గుంటల పట్టా భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ పట్టా చేసుకున్నాడని వెంటనే రద్దుచేసి తిరిగి తనకు పట్టా చేసి తగిన చర్యలు తీసుకొని బాధ్యునిపై క్రిమినల్ కేసు విధించాలని రెవెన్యూ అధికారులను కోరాడు

# అక్రమ కేసులతో సోనియా గాంధీ రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు

- రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆధారాలు లేకున్నా ఈడితో బెదిరింపులు..
- కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి ఆరోపణ..

**చిగురుమామిడి డిసెంబర్18(జనంసాక్షి):**
అక్రమ కేసులతో సోనియా గాంధీ,రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు.గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మైహిపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి ద్వారా సోనియాగాంధీ,రాహుల్ గాంధీలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందన్నారు.రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి ఆధారాలు లేకున్నా సోనియా గాంధీ,రాహుల్ గాంధీ కుటుంబాన్ని వేధిస్తున్నారని ధ్వజమెత్తారు.స్వతంత్ర ఉద్యమ కాలంలో నెహ్రూ కుటుంబము స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రికను కాపాడేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో విరాళాలు ఇచ్చారని పేర్కొన్నారు.ఆర్మీ వేధిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి కక్షపూరితమైన చర్యలు మానుకొని రాజకీయంగా ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. దేశానికి సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఎంతో చేస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడుతున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీని పేరును తొలగిస్తూ వికసిదారేత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజిబికా మిషన్ గా పేరు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్సభలో బిల్లు ప్రవేశపెట్టిందని,వాటి పేర్లు మార్చడాన్ని మహిపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.మహాత్మ గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని మార్చడం చాలా దారుణమని, గాంధీజీతో ఉన్న పేర్లు మార్చాల్సిన అవసరం ఏమి వచ్చిందని మహిపాల్ రెడ్డి మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని మైహిపాల్ రెడ్డి తెలిపారు.




# అజ్మీర్ దర్గాను దర్శించిన నెహ్రూనగర్ ఉప సర్పంచ్



**ఎడపల్లి, డిసెంబర్ 18 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామ ఉపసర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ గురువారం అజ్మీర్ దర్గాను దర్శించుకున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘనవిజయం సాధించడంతో ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాను దర్శించి గ్రామంతో పాటు ప్రతీ ఒక్కరు సుఖశాంతులతో వర్ధిల్లాలనీ కోరుతూ ప్రార్థించడం జరిగిందని ఇమ్రాన్ ఖాన్ తెలిపారు.

# 8న నిర్వహించనున్న వేలం ప్రక్రియ

సింగరేణి భవిష్యత్తును అంధకారంలో నెట్టేలా ఉంది..
టీబీజీకేస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
కేంద్ర ప్రభుత్వం జనవరి 8న నిర్వహించనున్న బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ సింగరేణి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా ఉందని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం టీబీజీకేస్ ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా మణుగూరు వంటి కీలకమైన బ్లాకులను బహిరంగ వేలంలో ఉంచడం వల్ల స్థానిక కార్మికుల ఉపాధికి తీరని నష్టం వాటిల్లుతుందని సంఘం హెచ్చరించింది.




**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై విమర్శలు**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం తీసుకుంటున్న వేలం నిర?యాలకు వత్తాసు పలుకుతూ, కార్మిక ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని టీబీజీకేస్ విమర్శించింది. గతంలో బీఆర్ఎస్ హయాంలో సత్తుపల్లి వంటి బ్లాకుల విషయంలో సింగరేణికి అనుకూలంగా పోరాటం చేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు లేదా తమ అనుకూల వర్గాలకు ఈ బ్లాకులను కట్టబెట్టేలా వ్యవహరిస్తోందని సంఘం నాయకులు ఆరోపించారు. సింగరేణికి అవసరమైన సాంకేతికత, అనుభవం మరియు మానవ వనరులు ఉన్నప్పటికీ, కావాలనే వేలం పేరుతో సంస్థను బలహీనపరుస్తున్నారని వారు మండిపడ్డారు.

**ముంచుకొస్తున్న ఉపాధి గండం**
మణుగూరు బ్లాక్ ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే, అక్కడ దశాబ్దాలుగా పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల పరిస్థితి ఏంటని సంఘం ప్రశ్నించింది. వేలం నిర్వహించకుండా ఆ బ్లాకులను నేరుగా సింగరేణికే కేటాయించాలని (నామినేషన్ బేసిస్) డిమాండ్ చేస్తోంది. బొగ్గు ఉత్పత్తిలో లాభసాటిగా ఉన్న బ్లాకులను వేలం వేయడం ద్వారా ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు.

## అంచలంచలుగా ఎదుగుతున్న సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి..

శక్తిసామర్థ్యాలతో ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. ఆలయన్ని అభివృద్ధి చేసి భక్తులతో శభాష్ అనిపించుకున్నారు. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపైకి సుందరగిరి స్వఛరేద సంస్థ పేరుతో తమ యువజన సంఘం అధ్యక్షుడు గందె రమేష్ తోపాటు తమ యువజన సంఘము సభ్యులతో కలిసి భక్తుల సహకారంతో మెట్లను నిర్మించి భక్తులందరి మన్నలను పొందారు.సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్ గా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.అన్ని వర్గాల మద్దతు బలంగా ఉన్న జంగా వెంకట రమణారెడ్డి సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికయ్యారు.గ్రామంలో వార్డ్ మెంబర్ గా,ఆలయ చైర్మన్ గా,సింగిల్ విండో చైర్మన్ గా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించిన రమణారెడ్డి,రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలించడంతో అన్ని వర్గాల మద్దతు లభించగా తన సతీమణి జంగ శిరీష రెడ్డిని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిపారు.ఎక్కడా లేని విధంగా సుందరగిరి ప్రజలు,ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై విధంగా దాదాపు 370పైగా ఓట్ల మెజార్టీని సంపాదించుకున్నాడు. సుందరగిరి గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అండదండలు,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఘన విజయం సాధించారు.ఎలాంటి ఎన్నికలు వచ్చినా తనదైన శైలిలో ప్రజాసేవ లక్ష్యంగా తాను ముందుకు వెళ్తున్నారు. తమపై నమ్మకంతో తమను సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని వర్గాల ప్రజల సహకారంతో అభివృద్ధి పథంలో నిలుపుతానని జంగా శిరీష వెంకటరమణ రెడ్డి తెలిపారు.గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా,గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని వారు పేర్కొన్నారు.

# గ్రూప్-3 ఫలితాల్లో సత్తా చాటిన గంభీరావుపేట యువకుడు..

**గంభీరావుపేట డిసెంబర్ 18 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడికాడి వెంకటి,వెంకటలక్ష్మి దంపతుల కుమారుడైన గుడికాడి నాగరాజు కి 2019 సంవత్సరంలో కానిస్టేబుల్ కి ఒక మార్కుతో పోవడం జరిగింది. 2024 సంవత్సరంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు కానీ అందులో డేట్ అఫ్ బర్త్ వల్ల ఉద్యోగం రాలేకపోయింది, ఎస్సై జాబు కూడా రెండు మార్కులతో పోవడంతో, నిరాశ చంద్రిక పట్టుదలతో చదువుతూ, గ్రూప్ 2 గ్రూప్ 4 రెండు మార్కులతో పోవడం జరిగింది. అటు తల్లిదండ్రులకు పొలం పనులు చేసుకుంటూ, కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ సంస్థలు పనిచేసుకుంటూ, రాత్రి పగలు శ్రమించి, పట్టుదలతో చదివి గురువారం రోజున వెలబడిన గ్రూప్ త్రీ లో 1081 ర్యాంకు సత్తా చాటడం జరిగింది.

